# Communist Party of India (Marxist)

**Greater Hyderabad Central City Committee**

1-7-144, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, Ph.27609083

E.mail:cpmhydcommittee@gmail.com

Secretary : **M.Srinivas** 9490098661


తేది :06-09-2022

## పురపాలక శాఖా మంత్రి కె.టి.ఆర్.కు సి.పి.ఎం. లేఖ

**ముషీరాబాద్ శ్రీకృష్ణ కాలనీ జిహెచ్ఎంసి పార్కును కబ్జా చేస్తున్న హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీం వియ్యంకుడి పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలి. కబ్జా భాగోతం నడిపిస్తున్న మహ్మద్ సలీంపై విచారణ జరపాలి – సి.పి.ఎం.విజ్ఞప్తి**

-o-

ముషీరాబాద్ శ్రీకృష్ణ కాలనీలోని 1100 గజాల జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని కబ్జాకు ప్రయత్నిస్తూ స్థానిక కాలనీవాసులపై, మున్సిపల్ అధికారులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీం వియ్యంకుడు ఇక్బాల్ ఖురేషిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని, ఇక్బాల్ ఖురేషికి అండదండలిస్తూ కబ్జాను ప్రోత్సహిస్తున్న హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీంపై కూడా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

హైకోర్టు స్టే కారణంగా 2015 లో ఆగిపోయిన జిహెచ్ఎంసి పార్కు అభివృద్ధి పనులు స్టే వెకేట్ కావడంతో 2022 జులై 17 న తిరిగి ప్రారంభం కాగా, కబ్జాదారులు అడుగడుగునా పనులు జరగకుండా ఆటంకాలు సృష్టించారు. తమ సొంత వాహనాలను పార్కులోనే పార్కింగ్‌చేసి పనులకు అడ్డుపడుతున్నారు. ఆగస్ట్ 17 న జిహెచ్ఎంసి బోర్డు నేమ్ ప్లేట్‌ను తొలగించారు. కాంపౌండ్‌వాల్‌పై రాసిన జిహెచ్ఎంసి బోర్డును నల్ల రంగుతో చెరిపేశారు. జిహెచ్ఎంసి అధికారులపై, కాలనీవాసులపై బూతులు తిడుతూ దౌర్జన్యం చేశారు. ఇంత జరిగినా నేటికీ జిహెచ్ఎంసి అధికారులు రాతపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ప్రభుత్వంలోని ఉన్నత స్థాయిలో వత్తిడి కారణంగానే కబ్జాదారులపై మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేయలేదు. ముషీరాబాద్ పోలీసులు కూడా కబ్జాదారుల పక్షం వహిస్తూ కాలనీవాసులను బెదరగొడుతున్నారు.

**పార్కు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి :** భూకబ్జాదారులు తప్పుడు ఆస్తిపన్ను చెల్లింపు పత్రాలు, ఫోర్జరీ డాక్యుమెంట్లతో పార్కు స్థలాన్ని 2019 లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వేరే వ్యక్తి పేరుతో ఉన్న ఆస్తిపన్ను నంబర్‌ని కూడా పరిశీలించకుండానే కబ్జాదారులతో కుమ్మక్కై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

పార్కు స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కబ్జాదారులు తమ పేరుతో మ్యుటేషన్ చేయాలని జిహెచ్ఎంసి కి దరఖాస్తు చేసుకోగా, ఇది జిహెచ్ఎంసి పార్కు స్థలం అని మ్యుటేషన్ చేయబోమని క్రిమినల్ కేసు నమోదు చేస్తామని కబ్జాదారులకు జిహెచ్ఎంసి అధికారులు జవాబిచ్చారు. జిహెచ్ఎంసి అధికారులు మ్యుటేషన్ చేయడం లేదని కబ్జాదారులు మీకు 2021 జులైలో మెమోరాండం ఇవ్వగా మీరు చీఫ్ సిటీ ప్లానర్‌కు రిఫర్ చేస్తూ నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి మీకు అప్‌డేట్ చేయమని మీరు రాశారు. మీరు రాసిన దానిని చూపించి కబ్జాదారులు జిహెచ్ఎంసి అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. హజ్ కమిటీ చైర్మన్ సలీం వెనకాల ఉండి పార్కు కబ్జా భాగోతం నడిపిస్తున్నారు.

ఎం.సి.హెచ్. 1976 లో ఆమోదించిన శ్రీకృష్ణ కాలనీ లేఅవుట్‌లో 1100 గజాల స్థలాన్ని పార్కు కోసం ఓపెన్ స్పేస్‌గా వదిలేశారు. గతంలోనే ఈ పార్కు స్థలాన్ని కబ్జాచేయడానికి కొందరు కబ్జాదారులు ప్రయత్నించగా సివిల్ కోర్టు, హైకోర్టులు ఇది పార్కు స్థలమని, అభివృద్ధి చేయాలని విస్పష్టమైన ఆదేశాలిచ్చాయి.

జిహెచ్ఎంసి పార్కును కాపాడాలని, పార్కును కబ్జాచేస్తున్న హజ్ కమిటీ చైర్మన్ సలీం బంధువులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ధన్యవాదములతో,

**(ఎం.శ్రీనివాస్)**

కార్యదర్శి